www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 5 మార్చి 2024
5
తిరుపతి

'పౌష్టికాహారం'..కొందరికేనా..!

పూర్తిస్థాయిలో అందని రాగిపిండి 29వేల మంది లబ్ధిదారులకే పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో కనీసం పది సరుకులైనా రేషన్ షాపుల ద్వారా పేదలకు ఇవ్వాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే పది సరుకులు మాట దేవుడెరుగు రేషన్‌కార్డుదారులకు కేవలం బియ్యం పంపిణీనే జరుగుతుంది. చక్కెర, కందిపప్పు అప్పుడప్పుడు ఇస్తారు. తాజాగా పైలెట్ ప్రాజెక్టుగా రాగిపిండి కిలో రూ.11కే చిత్తూరు, తిరుపతి జిల్లాలో ఇస్తామని ప్రకటించారు. అయితే కేవలం 29వేల మందికి సరిపడా మాత్రమే పంపిణీ చేసి రేషన్ డీలర్లు చేతులు దులుపుకునే పరిస్థితి. అదేమని అడిగితే తమకు పూర్తిస్థాయిలో సరుకు రాలేదని చెప్పడం గమనార్హం. ఒక్క ఏర్పేడు మండలంలోనే 29వేల కార్డులున్నాయి. మొత్తం 29 టన్నుల రాగిపిండి అవసరం. అయితే కేవలం పది టన్నులు మాత్రమే ఆ మండలానికి పంపారు. 'మీ ఇంటికి రేషన్' పేరుతో ఎండియు వాహనాల ద్వారా బియ్యం, అరకొరగా పంచదార అందిస్తున్నారు. తాజాగా మార్చి నెల నుంచి కిలో రాగి పిండిని రూ.11కే పైలెట్ ప్రాజెక్టుగా అందించాలని నిర్ణయించారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలో రేషన్ డిపోలకు పూర్తిస్థాయిలో చేరలేదు. ముందుగా డీడీ తీస్తేనే డీలర్లకు సరఫరా చేస్తారు. ఆన్‌లైన్ చెల్లింపులు అవకాశం ఉన్నవారు మొత్తాలను కట్టారు. రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు తీసుకునేవారికి మాత్రమే రాగిపిండి అందుబాటులో ఉందని కార్డుదారులు అంటున్నారు. దీనికితోడు రాగిపిండి ఎక్కువ రోజులు నిల్వ పెట్టుకోలేని పరిస్థితి. నిల్వ చేసుకునే కేంద్రాలు లేకపోవడం వల్ల పిండిలో పురుగులు వచ్చే ప్రమాదం లేకపోలేదు. రేషన్ డిపోలకు ప్రతినెల 25వ తేదీకే బియ్యం చేరవేసి, ఒకటో తేదీ నుంచి లబ్ధిదారులకు అందిస్తారు. ఆ సమయానికి రాగిపిండి వచ్చి ఉంటే బియ్యంతో పాటే పంపిణీకి వీలుండేది. జిల్లాకు రాగిపిండి అత్యల్పంగా రావడంతో తనివారా చాలా మందికి రాగిపిండి ఇవ్వలేదు. తిరుపతి జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లోని గోదాములకు కొంత మేర చేరినా ఇంకా డిపోలకు పూర్తిస్థాయిలో సరఫరా కాలేదు. మరోవైపు బియ్యం పంపిణీ మార్చి ఒకటి నుంచి ప్రారంభమయ్యింది. ఇప్పటికే తిరుపతి నియోజకవర్గంలో కొంతమంది బియ్యం తీసుకున్నారు. వీరంతా రాగిపిండి ఇపుడు తీసుకోవాలంటే వీలుండదు. రాగి పిండి తీసుకుంటే బియ్యంలో కొంతమేర కోత పెడుతున్నారు. తిరుపతి జిల్లాలోని రేణిగుంట, శ్రీకాళహస్తి, ఏర్పేడు, వడమాలపేట మండలాలకు 40 టన్నుల మేర రాగిపిండిని సమకూర్చారు. ఏర్పేడు మండలంలోనే 29వేల కార్డులున్నాయి. మొత్తం 29 టన్నుల రాగిపిండి అవసరం. కేవలం పది టన్నులు పంపడంతో అందరికీ అందే పరిస్థితి లేదు.

ప్రయోగాత్మకంగా 29వేల మందికే : రఘువీర్, డిఎస్ఒ, తిరుపతి జిల్లా

మార్చి నెలలో ప్రయోగాత్మకంగా రాగిపిండిని పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. ఇప్పటికే బియ్యం తీసుకున్న వారికి రాగి పిండి తీసుకునే వెసులుబాటు లేదు. ఈ నెల తక్కువ పరిమాణంలో రాగిపిండి వచ్చినా. డిమాండ్ను బట్టి వచ్చే నెలకు పూర్తిస్థాయిలో రప్పిస్తాం. మిగిలిపోతే రెండు నెలలకు మించి నిల్వ ఉండదు. పిండి పురుగు పడుతుంది. అందుకే ఆచితూచి వ్యవహరిస్తున్నాం. జిల్లాలో ఇప్పటివరకు 29 వేల కార్డుదారులకు రాగి పిండి పంపిణీ చేసాం.

సిఎం, తహశీల్దార్‌పై క్రిమినల్ కేసులు పెట్టాలి

ఎస్‌పికి ఎర్రగుట్ట గుడిసెవాసుల ఫిర్యాదు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పి స్థలం చూపకుండా నమ్మించి మోసం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై, రేణిగుంట తహశీల్దార్‌పై క్రిమినల్ కేసు పెట్టాలని ఎర్రగుట్ట గుడిసెవాసులు 1200 మంది డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇళ్లస్థలాలు ఇస్తున్న సందర్భంగా తిరుపతి జిల్లావాసులకు దాదాపు మూడువేల మంది నిరుపేదలకు జగనన్న పట్టాలు ఇచ్చి మూడేళ్ళయ్యిందన్నారు. ఇంతవరకూ స్థలం చూపించకుండా ప్రజలను మోసం చేశారని అడిషనల్ ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. పేదవాడు ఏదైనా చిన్న తప్పు చేస్తే వెంటనే కేసు నమోదు చేస్తారని, మరి ముఖ్యమంత్రి, తహశీల్దారు రాష్ట్రంలో పేద ప్రజలను మోసం చేస్తే కేసులు ఎందుకు పెట్టరని ప్రశ్నించారు. క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కుమారి, అరుణ్, జ్యోతీష్, అమీర్జాన్, శివ, ప్రశాంత్, చంద్రమౌళి, సత్యశ్రీ, దీప, సంధ్య, నాగరాజు, మస్తాన్, ప్రకాష్, సుభాష్, నాగేంద్ర, రాధిక, సుజాత, మమత, పార్వతి, పవిత్ర, సుధ, గాయత్రి, శ్రీను, కమల్ పాల్గొన్నారు.

నెహ్రూ మున్సిపల్ స్కూలుకు పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి నెహ్రూ మునిసిపల్ స్కూల్ లో 1976వ సంవత్సరం బ్యాచ్ కు చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక కార్యక్రమం సోమవారం జరిగింది. ఆ సందర్భంగా పాఠశాల సిబ్బంది కోరిక మేరకు ఒక బీరువాను, ఫుట్ బాల్, వాలీ బాల్ వంటి క్రీడా సామాగ్రిని 1976 బ్యాచ్ పూర్వ విద్యార్థి సంఘ నాయకులు హెడ్ మాస్టర్ మునిశేఖర్ కు అంద చేసారు. అంతేకాక 100 మందికి పైగా క్రీడా, సాంస్కృతిక రంగాలలో రాణిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు, విద్యాపరంగా, క్రమశిక్షణ పరంగా విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను, ఈ ఏడాది10 వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను సంఘం తరపున పంపిణీ చేసారు. ఇటువంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తి కావాలని పాఠశాల అధికారులు పిలుపు నిచ్చారు. సంఘ నాయకులు భార్గవ, విజయఫణిబాబు, మోహన్, సోము రవి తదితరులు మాట్లాడుతూ 2014 లో ఏర్పడిన తమ సంఘం 10వ వార్షికోత్సవం లో భాగంగా మూడవసారి తమకు చేతనైన సహాయం అందిస్తున్నామని, భవిష్యత్ లో మరింత సహాయం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో తిరుపతి లోని వారే కాక హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాలనుంచి తరలి వచ్చిన 1976 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు సమావేశానికి వీసీ భారతికి ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్

ఉన్నత విద్యామండలి ఆంధ్రప్రదేశ్ ఆరవ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు మీటింగ్ను విట్, ఏపీ గుంటూరు నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి భారతికి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం విశ్వవిద్యాలయాలలో వైబ్రెంట్ రీసెర్చ్, ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను పెంపొందించడం అని ఆమె చెప్పారు. ఈ రెండు రోజుల సదస్సులో వివిధ అంశాల పైన చర్చాగోష్ఠి జరిగింది. ఆంధ్రప్రదేశ్ లో వున్నట్టు వంటి వివిధ క్లస్టర్స్ లో జరిగిన అభివృద్ధిని వారు ప్రెసెంటేషన్ ద్వారా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి పాలుపంచుకున్నారు.

ఎస్‌పి మల్లికా గర్గ్ బదిలీ అక్రమం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి అర్బన్ ఎస్‌పి మల్లికా గర్గ్‌ను అక్రమంగా బదిలీ చేశారంటూ సోమవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆధ్వర్యంలో టౌన్‌క్లబ్ వద్ద ధర్నా నిర్వహించారు. పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసి వెస్ట్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రజాప్రతినిధులు దొంగోట్లతో గెలవాలని దౌర్జన్యం చేసేందుకే కుట్రపన్ని ఎస్‌పిని బదిలీ చేయించారని విమర్శించారు. మల్లికాగర్గ్ నిజాయతీ గల పోలీసు ఆఫీసర్ కావడంతో వైసిపి అక్రమాలకు అడ్డకట్ట వేస్తుందనే ముందస్తుగా ఆమెను బదిలీ చేశారని విమర్శించారు. మల్లికాగర్గ్‌ను అర్బన్ ఎస్‌పిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో టిడిపి నాయకులు చినబాబు, కోడూరు బాలసుబ్రమణ్యం, బుల్లెట్ రమణ, పులిగోరు మురళీకృష్ణారెడ్డి, మబ్బు దేవనారాయణరెడ్డి, వూక విజయకుమార్, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునిక్రిష్ణ, జనసేన నాయకులు రాజారెడ్డి, ముక్కుసత్యవంతుడు పాల్గొన్నారు.

మహిళా ఎస్పీని కొనసాగించాలి : ఆర్‌పిఐ

నీతిగా వ్యవహరించిందన్న కారణంగా ఓ మహిళా ఎస్పీని అన్యాయంగా వైసిపి బదిలీ చేయటం దారుణమని, తక్షణం ఈ బదిలీని ఉపసంహరించాలని రిపబ్లిక్ పార్టీ దక్షిణ భారత అధ్యక్షులు పూతలపట్టు అంజయ్య ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎస్పీగా బాధ్యతలు చేపట్టి పట్టుమని మూడు వారాలైనా గడవకముందే నిజాయితీ అధికారికి బదిలీని బహుమానంగా ఇవ్వడం దారుణమని, మహిళల పట్ల వైసిపి కున్న చిత్తశుద్ధి ఏ పాటిదో దీన్నిబట్టి అర్థమవుతుందని తక్షణం ఈ వైఖరిని విడనాడ కుంటే మహిళా లోకం తీవ్రంగా నిరసిస్తుందని పేర్కొన్నారు.

బదిలీ బహుమానమా? : సిఐటియు

మరో నాలుగు రోజుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్న వేళ నీతి నిజాయతీ గల మహిళా ఎస్పి మల్లికా గర్గ్‌ను బదిలీని బహుమానంగా ఇచ్చిన వైసిపి తీరు అభ్యంతరకరమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఓ ప్రకటనలో విమర్శించారు. తాము చెప్పినదానికి తలూపలేదని బదిలీకి పూనుకోవడం వైసిపికి మహిళల పట్ల ఉన్న గౌరవం ఏపాటిదో అర్థమవుతుందన్నారు.

'గంగ'కై రోడ్డెక్కిన నెలవాయి గ్రామస్తులు

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

గ్రామాల్లో చెరువులు ఎండిపోయాయని, పంటలకు చివరి తడి అందక ఎండిపోతున్నాయని, గంగ నీటిని అందించి ఆదుకోవాలని నెలవాయి గ్రామస్తులు సిపిఎం నాయకులు ధనంజయులు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పాలకులు స్పందించే పరిస్థితి లేదని, చుక్కనీరు లేక కళ్లెదుటే పంటలు ఎండిపోతున్నాయని వాపోయారు. ఎన్టీఆర్ హయాంలో తీసుకొచ్చిన తెలుగుగంగ ప్రాజెక్టు నీరు మద్రాసుకు పోతుందని, సంబంధిత అధికారులు స్పందించి స్థానిక రైతులకు సాగునీటిని అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఆత్మ విశ్వాసంతో మహిళలు రక్షించుకోవాలి

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని మహిళా అధ్యయన కేంద్రంవిభాగం వారు మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక బాలాజీ కాలనీ లో గల శ్రీ పద్మావతి బాలికోన్నత పాఠశాల లోని 9వ తరగతి విద్యార్థినులకు మహిళా రక్షణకై వున్న టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ కోనప్రభ మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాలలోనూ రాణిస్తున్నప్పటికీ రోజు రోజుకి బాలికలు, మహిళలపై లైంగిక వేధింపులు, దాడులు, హత్యలు పెరిగిపోతూ ఉండడం బాధాకరమని అన్నారు. మహిళా రక్షణకై ఉన్నటువంటి టోల్ ఫ్రీ నెంబర్లు, మొబైల్ యాప్స్ పైన ప్రతి ఒక్కరికీ అవగాహన వుండడం ఎంతో అవసరమని అన్నారు. అకస్మాత్తుగా ఇబ్బందుల్లో పడినా ,తాము ప్రమాదంలో ఉన్నామని భావించినా ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, అప్రమత్తంగా వ్యవహరించాలని, ధైర్యంగా రక్షణకై ఉన్న టోల్ ఫ్రీ నెంబర్స్, మొబైల్ యాప్స్ ను వినియోగించుకొని ప్రమాదం నుండి బయటపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా రక్షణకై ఉన్న డయల్100, 112, 181, 139 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్లు, ఏపీ పోలీస్ సేవా యాప్ , దిశా యాప్ ల పై విద్యార్థినులకు అవగాహన కలిగించారు. సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్ ఇంద్రాణిపాల్గొన్నారు.

నడికుడి రైల్వేలైన్‌కు పెండింగ్ భూసేకరణ వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

శ్రీకాళహస్తి - నడికుడి మధ్య రైల్వేలైన్‌కు సంబంధించి పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. రైల్వే, జాతీయ రహదారులకు సంబంధించిన భూసేకరణ, పరిహార పంపిణీ, బడ్జెట్ విడుదల అంశాలపై గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పిఎంజి, న్యూఢిల్లీ నుంచి కేంద్ర అధికారులు వివిధ రాష్ట్రాల కార్యదర్శులు, కలెక్టర్లు, జేసీలు, జాతీయ రహదారుల అధికారులతో వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రవాణా, రహదారుల భవనాల శాఖ సెక్రటరీ ప్రద్యుమ్న హాజరయ్యారు. తిరుపతి జిల్లా నుంచి కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మి శ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. కలెక్టర్ వివరిస్తూ తిరుపతి జిల్లాలో నడికుడి - శ్రీకాళహస్తి మధ్య రైల్వేలైన్‌కు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న దాదాపు 182ఎకరాల డికెటి భూములకు సంబంధించిన ప్రాసెస్ జూన్‌కల్లా పూర్తి చేస్తామన్నారు. భూసేకరణ డిటి భాస్కర్ పాల్గొన్నారు.

డాక్టర్ పి. శరత్ చంద్రకు నేపాల్ ఆహ్వానం

ప్రజాశక్తి - క్యాంపస్

మహా శివరాత్రి సందర్భంగా మార్చ్ 6,7,8 వ తేదీలలో నేపాల్ లోని కాట్మండు నగరంలో పశుపతినాథ్ ఆలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాలలో భరతనాట్య ప్రదర్శనకు గాను తిరుపతికి చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారులు డాక్టర్ పి. శరత్ చంద్రకు పసుపతినాథ్ దేవస్థానం నుండి ఆహ్వానం అందింది. ఈ మేరకు వారు 6 వ తేదీ ఢిల్లీ నుంచి కాట్మండు బయలుదేరుతునట్లు శరత్ చంద్ర తెలిపారు. దేశ విదేశాల్లో భారతీయ కలలను ప్రదర్శిస్తూ, భారతీయ సంస్కతి, సాంప్రదాయ, ప్రాచీన కళలను వాటి విశిష్టతను ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క గొప్పతనాన్ని తన వంతు భాగంగా తన నత్యం తో తెలియచేయడం తన పూర్వ జన్మసుకతం గా భావిస్తున్నట్లు శరత్ చంద్ర తెలిపారు. ఈ అవకాశం కల్పించిన టువంటి పశుపతి క్షేత్ర వికాస్ కొష్ ,పశుపతి డెవలప్మెంట్ ,శివరాత్రి వ్యవస్థాపం సమితికి కతజ్ఞతలు తెలిపారు.

వైభవం..పంచమూర్తుల పురవిహారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి ధ్వజారోహణం పురస్కరించుకుని సోమవారం ఉదయం పంచమూర్తులు పురవిహారం వైభవంగా జరిగింది. ఆలయంలోని అలంకార మండపం వద్ద పరమేశ్వరుడు, గంగాభవానీ, పార్వతీదేవి ఉత్సవమూర్తులను దివ్యాభరణాలతో అలంకరించారు. పార్వతీ పరమేశ్వరులు దేదీప్యమానంగా దర్శనమిచ్చారు. ఇక శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, వినాయకుడు, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప ఉత్సవమూర్తులను కూడా విశేషంగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య పంచమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరులు వెండి అంబారీపై... వినాయకుడు మూషిక వాహనం, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరుడు చప్పరాలపై అధిష్టించి పురవిహారానికి బయలుదేరారు. ఈ ఊరేగింపు రాజగోపురం గుండా సాగి మాడవీధుల్లోకి ప్రవేశించింది. పంచమూర్తుల పురవిహారం సందర్భంగా పురవీధుల్లో వివిధ కళారూపాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణాధాకారి ఎస్వీ నాగేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, ఆలయ అసిస్టెంటు కమిషనరు మల్లిఖార్జున ప్రసాద్, డిప్యూటీ ఈవో ఏకాంబరం, ఏఈవో ధనపాల్, ఆలయ తనిఖీదారు హరిబాబు యాదవ్, సుదర్శన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో నేడు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవ రోజైన మంగళవారం రాత్రి శ్రీకాళహస్తీశ్వరుడు భూత వాహనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు శుక వాహనం పైనా పురవిహారం చేయనున్నారు. మంగళవారం రెండవ తిరునాళ్లు, భూతరాత్రి నిర్వహిస్తారు.

శివయ్య సేవలో మంత్రి నారాయణస్వామి

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు వీరికి దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు. నారాయణస్వామి మొదట ప్రత్యేక రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి వేడుకలో ఎంఎల్ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుటుంబీకులు

ఇంటర్ పరీక్షకు 32,639 మంది హాజరు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

జిల్లాలో జరుగుతున్న ఇంటర్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని, సోమవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 32,369 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐ ఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 87 జనరల్, 14 వొకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు జనరల్ 31,974 మంది, ఒకేషనల్లో 1,506 మంది మొత్తం 33,480 మంది విద్యా ర్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 716, ఒకేషనల్లో 125 మంది, మొత్తం 843 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. డెఫ్ అండ్ డంబ్ విద్యార్థులు సహాయకుల సహకారంతో పరీక్ష రాసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో తాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆయన పేర్కొన్నారు.

7న టిటిడి మహిళా దినోత్సవ సభ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

టీటీడీ ఆధ్వర్యంలో 7వ తేదీ గురువారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరగనుంది. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకురాలు అనంతలక్ష్మి నందివాడ, ప్రముఖ గాత్రసంగీత విద్వాంసురాలు ద్వారం లక్ష్మి, మదంగంలో మొట్టమొదటిసారి పద్మశ్రీ అవార్డు పొందిన మహిళ సుమతి నిడుమోలు, ఆసియన్ గేమ్స్ కాంస్య పతక విజేత, ప్రముఖ క్రీడాకారిణి నందిని అగసార తదితరులు ముఖ్య వక్తలుగా విచ్చేసి ప్రసంగిస్తారు. టీటీడీలోని రెగ్యులర్, ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా ఈ సంవత్సరంలో ఉద్యోగ విరమణ చేయనున్న 60 మంది మహిళా ఉద్యోగులకు సన్మానం చేస్తారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుపతిలోని ఎస్వీ ఓరియంటల్ కళాశాలలో మహిళా ఉద్యోగులకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించారు. టీటీడీ సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత ఈ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

బొజ్జల పాలన తిరిగి తెస్తాం: రిషితారెడ్డి

ప్రజాశక్తి-తొట్టంబేడు

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో బొజ్జల పాలనను తిరిగి తెస్తామని టిడిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషితా రెడ్డి అన్నారు. 'ఇంటింటికి మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె మండలంలోని బోనుపల్లి గ్రామంలో పర్యటించారు. టిడిపి- జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. బియ్యపు పాలనకు- బొజ్జల పాలనకు మధ్య తేడాను ప్రజలు గమనించాలని సూచించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో ఏ గ్రామంలోనూ అభివద్ధి పనులు జరగలేదని విమర్శించారు. కనీసం వీధి దీపాలు ఏర్పాటు చేయలేని దీనస్థితిలో ప్రజా ప్రతినిధులు ఉన్నారని వాపోయారు. పంచాయతీ పాలన మళ్లీ తిరిగి రావాలన్నా, గ్రామాల అభివద్ధి జరగాలన్న రానున్న ఎన్నికల్లో బొజ్జల సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. నేతలు దావులూరి రామానాయుడు, ధనుంజయులు, చంద్ర పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో

తిరుపతి టౌన్ : పల్స్ పోలియో సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యవర్గ సభ్యులు డబ్ల్యుఎం భక్తవత్సలం స్థానిక ఖాదీ కాలనీ ప్రాథమిక పాఠశాల నందు ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేశారు. పల్స్ పోలియో విజయవంతం గావడానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

గోడపత్రికలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

బాల్య వివాహాల వ్యతిరేక పోరాట సమితి, ఏపీ యానాది సంఘం ఉద్యోగుల అసోసియేషన్, ప్రజాప్రగతి ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం వైసీపీ కార్యాలయంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో చందమామల కోటయ్య, రవీంద్ర, సూరమ్మ, పి.రమణయ్య, వసంతరావు, అమరావతి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఆర్టీసీ ఆధునీకీకరణకు చర్యలు: మిద్దెల

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోను ఆధునికరించేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మిద్దెల హరి డిపో మేనేజర్ రాజ్య వర్ధన్ రెడ్డికి సూచించారు. సోమవారం ఆయన ఆర్టీసీ డిపోను సందర్శించారు. పలువురు ఆర్టీసీ యూనియన్ నాయకులు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

ప్రతి ఇంటికీ సబ్సిడీపై సోలార్ విద్యుత్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రతి ఇంటికి సబ్సిడీపై సోలార్ ప్యానెల్ అందజేస్తుందని దీని కోసం పోస్టు ఆఫీస్‌లో లేదా పోస్ట్ మ్యాన్ వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలని గూడూరు హెడ్ పోస్ట్ ఆఫీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ మనిగంధన్ తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ మనిగంధన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా సబ్సిడీపై సోలార్ ప్యానెల్ అందిస్తోందని 1 కెవి 2 కేవీ 3 కేవీ ప్యానెల్స్ వినియోగదారులు వారి వాడకాన్ని బట్టి తీసుకోవచ్చని తెలిపారు. దీని కోసం పోస్ట్ ఆఫీస్, పోస్ట్ మ్యాన్ వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ కుమార్ పాల్గొన్నారు.

రేపు ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణ సమీపంలోని గోగినేనిపురంలోని విద్యుత్ శాఖ డివిజనల్ కార్యాలయం వద్ద ఈనెల ఆరో తేదీ బుధవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తారని విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని డివిజనల్ ఈఈ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ బుధవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తారని సమస్యలు ఉంటే విద్యుత్ వినియోగదారులు అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.

వంద శాతం పల్స్ పోలియో నమోదుకావాలి

రాష్ట్ర నోడల్ అధికారి రమాదేవి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వంద శాతం పల్స్ పోలియో నమోదు కావాలని రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ రమాదేవి ఆదేశించారు. మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇప్పటికే 95 శాతానికి పైగా పల్స్ పోలియో చుక్కలు వేయడం పట్ల ఆమె సోమవారం సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, వైద్య సిబ్బందిని వెంటబెట్టుకొని పోలియో చుక్కలు వేసుకున్న చిన్నారుల ఇళ్లకు వద్దకు వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ తస్నీంత్, ఎంపీహెచ్ఈఓ మురళి, ఏఎన్ఎం పద్మజ, ఆశాలు పాల్గొన్నారు.

రెడ్డెప్ప నాయుడుకు పరామర్శ

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయతీకి చెందిన విప్పర్ల రెడ్డెప్ప నాయుడుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. తుమ్మల గుంట నుంచి శ్రీనివాస మంగాపురం వరకు సోమవారం నిర్వహించిన ఆధ్యాత్మిక పాదయాత్ర చెర్లోపల్లి వద్దకు చేరగానే ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు ఇంటికి వెళ్లారు. 98 ఏళ్ల వయస్సులో ఉన్న రెడ్డెప్ప నాయుడుని పరామర్శించి వందేళ్లు ఆదిగమించాలని, ఆరోగ్య పరమైన సమస్యలు కుదుటపడేలా భగవంతుని ఆశీస్సులు అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మూలం చంద్రమోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, వాసుదేవ నాయుడు పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడిని కలిసిన కిరణ్

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడిని ఇంజనీరు కిరణ్ మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. సత్యవేడు శాసనసభ ఎన్నికల్లో అసెంబ్లీ సీటు తనకు కేటాయిస్తే సత్యవేడు నియోజకవర్గం పార్టీని విజయకేతనం ఎగురవేస్తానని తెలిపానని పేర్కొన్నారు. సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటు పడి నియోజకవర్గ పార్టీ కుటుంబ సభ్యులతో మమేకమై ఉంటానని ఆయన తెలిపారు. ఇంజనీర్ గా ఉండడం వల్ల నియోజకవర్గంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో తనదైన మార్క్ చూపనున్నట్టు ఆయన తెలిపారు. సత్యవేడు సీటు టికెట్ పరిశీలనలో తన పేరు వుందని కిరణ్ పేర్కొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రూరల్ మండలం దివిపాలెం గ్రామ పంచాయతీలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కి గ్యారెంటీ కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ సీఎం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారన్నారు. టిడిపి పథకాలను నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా తో కలిసి వివరించారు. అనంతరం వైసిపి నుండి పలు కుటుంబాలకు ఆ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పరిమళ కృష్ణ, పి కృష్ణ, సన్నిబోయిన రమణయ్య, బుచ్చిరాజు ఉమామహేశ్వర రావు, వెంకయ్య, రాష్ట్ర కార్యదర్శి ఎల్లసిరి భాస్కర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం పెనుబాక, శేనగలమిట్టకు చెందిన పలువురు సోమవారం టిడిపిలో చేరారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో పెనుబాక నుండి దేవా, మహేంద్ర, నాగయ్య, శ్రీనివాసులు, వెంకయ్య, వెంకటేష్, ధనంజయులు శేనగలమిట్ట నుండి రమణయ్య, మణి, తదితరులు వున్నారు.

ఈవిఎంలపై అవగాహన

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని స్థానిక ఎంపీడీవో కాన్ఫరెన్స్ హాలులో ఈవీఎంలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎం ఇన్చార్జ్ కె. ప్రతాప్ ఆధ్వర్యంలో సెక్టార్,సూపర్వైజర్లు, బిఎల్ఓలు, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, మహిళా పోలీసులు, వీఆర్వోలు, వీఆర్ఏలకు ఈవీఎంలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, డిప్యూటీ తహశీల్దారు మల్లి ఖార్జున రావు, ఏఓపీఆర్డీ ఎస్ కె నయూమ్,స్థానిక సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్బమ్మకు మాజీ మంత్రి సతీమణి నివాళి

ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు మండలం లోని గుర్రప్ప నాయుడు కండ్రిగ గ్రామానికి చెందిన సుబ్బమ్మ సోమవారం మృతి చెందారు. ఆమె భౌతికకాయానికి మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చుతూ వారికి అండగా తాము ఉంటామని బొజ్జల కుటుంబం ఎల్లవేళలా ఆ కుటుంబానికి తోడుగా ఉంటుందన్నారు.

కైలాసనాథుని ధ్వజారోహణం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రమ్మంటూ సకల దేవతా గణాలకు స్వాగతం పలుకుతూ సోమవారం సాయంత్రం కైలాసనాథుని ధ్వజారోహణం కార్యక్రమం వైభవంగా సాగింది. ముక్కంటి భక్తులు సమర్పించిన వీరితో స్వామివారి ధ్వజస్తంభం వద్ద ధ్వజం ఎగుర వేశారు. ధ్వజారోహణం పూర్తయిన తరువాత త్రిశూలానికి నదీ జలంతో త్రిశూలాన్ని శుద్ధి చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ జరిగిన సంగతి తెలిసిందే. రెండవ రోజు శ్రీకాళహస్తీశ్వ రునికి ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధ్వజారోహణానికి అవసరమైన పూజా సామగ్రిని, సారెను ఉభయదారులు అందించారు. ధ్వజారోహణం తిలకించడానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి, ధర్మకర్త మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, డిప్యూటీ ఈవో ఏకాంబరం పాల్గొన్నారు.

ఎడెక్స్ కంపెనీతో ఒప్పందం రద్దు చేయాలి: పిడిఎస్‌వో

ప్రజాశక్తి - క్యాంపస్ : ఎడెక్స్ కంపెనీతో ఒప్పందాన్ని రద్దు చేయాలని తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో పిడిఎస్ఓ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కార్యదర్శి ఆర్. ఉష మాట్లాడుతూ ఒకవైపు రాష్ట్రంలో ఉన్న అనేక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, యూనివర్సిటీలలో కనీస మౌలిక వసతులు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు కూడా లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఉంటే మరోవైపు ఆన్లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ అనే కంపెనీతో ఏండర్లు కూడా లేకుండా 50 కోట్లు చెల్లించేలా ఒప్పందాన్ని కుదుర్చుకుందన్నారు. ఈ 50 కోట్లతో డిగ్రీ, పీజీ కాలేజీలలో అనేక సమస్యల్ని పరిష్కరించవచ్చు, నూతన కళాశాలలు కూడా నిర్మించవచ్చు. ప్రభుత్వ కాలేజీల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరించకుండా ఎడెక్స్ కంపెనీ ఇవ్వటంలో ఆన్లైన్ కోర్సుల ద్వారా వైజ్ఞాన్యాన్ని అందిస్తామనటం మోసం అన్నారు. ఈ విధి ఒప్పందం ఎడెక్స్ కంపెనీకి కాసుల వర్షం కురిపించి పేద బడుగు మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుందని, ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మౌనిక, శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైయస్సార్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి -రేణిగుంట : రేణిగుంట పట్టణ సమీపంలోని ఫ్లై ఓవర్ వద్ద వైఎస్ఆర్ శ్రీకాళహస్తి నియోజకవర్గ విభజన విభాగం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏపీ పాటు పురుషోత్తం రెడ్డి తన సొంత నిధులతో వైయస్సార్ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వైయస్సార్ విగ్రహాన్ని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేణిగుంటకు 60లక్షలతో డ్రైనేజ్ తీసుకుని వచ్చామని తెలిపారు. ఇంకా ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలపాటి హరిప్రసాద్ రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైసిపి సీనియర్ నాయకులు జువ్వల దయాకర్ రెడ్డి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు పన్నీరు కలువ శ్రీధర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది పేరూరు మునిరెడ్డి, వైస్ ఎంపీపీ సుజాతమ్మ,మండల అధ్యక్షుడు గంగారి దేవేష్, టౌన్ ప్రెసిడెంట్ ప్రభాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి జగన్, కో-ఆప్షన్ మెంబర్ అస్లాం సాహెబ్, సర్పంచ్ నగేష్, వైస్ సర్పంచ్ ఇర్ఫాన్, తిరుపతి జిల్లా మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ రసూల్, పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ధ్యేయం

జగన్నాథ్ మహిళా మార్ట్ ప్రారంభోత్సవంలో మంత్రి రోజా

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మహిళా సంఘాల అభ్యున్నత కోసం. పట్టణంలోని స్థానిక పురపాలక సంఘం పరిధిలో కావమ్మ గుడి పక్కన వైయస్సార్ సమావేశం మందిరంలో అర్బన్ మహిళ మార్ట్‌ను రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల క్రీడా శాఖ మంత్రి ఆర్ కె రోజా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో మన పుత్తూరు పట్టణంలో మహిళా మార్ట్ ను ప్రారంభించామన్నారు. మహిళలకు రావలసిన ఇంటికి కావలసిన వస్తువులు తక్కువ ధరలకే వచ్చే విధంగా మహిళా మార్ట్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషమన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ హరి. వైస్ చైర్మన్ డి శంకర్. మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి. కౌన్సిలర్లు మహిళా సంఘుల లీడర్లు మహిళలు పాల్గొన్నారు.

మహిళామార్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి ఆర్‌కె రోజా

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ అందజేత

ప్రజాశక్తి -ఏర్పేడు: ఏర్పేడు మండలం ఎండి పుత్తూరు గ్రామంలో సర్పంచ్ మోహనప్రియ ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా జగనన్న ఇంటికి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్స్ ను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకముని, వీఆర్వో రవి , వాలంటీర్లు పాల్గొన్నారు. కోబాక పంచాయతీలోని లబ్ధిదారులు వీరు నారాయణమ్మ, ఎంసీ తులసి, సుజన, అశోక, అమరావతి,సునీత, మౌనిక, ధనమ్మ హేమలత లకు వీఆర్వో వెంకటరమణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. చంగల్ రాయలు రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ను అందించారు.

కంచె తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - బాలాయపల్లి : మండలంలోని కొందరు బాధితుల పొలాల్లో కంచెను తగలబెట్టారని వారిపై చర్యలు తీసుకోవాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వివి రమణయ్య మాట్లాడుతూ మండలంలోని కడుగుంట గ్రామానికి చెందిన వప్పుతోట్టి అంకయ్య తండ్రి అంకయ్యకు చెందిన సర్వే నెంబర్ 174-69 ఎ లో 2.10 ఎకరాలు, వప్పతోట్టి అంకయ్య తండ్రి చిన్నమల్లయ్య కు 174-70 ఎ లో 2 ఎకరాలు, కందిపాటి లక్ష్మి భర్త సురేష్ (లేట్)కు 2 ఎకరాలు చొప్పున ప్రభుత్వం హక్కులు కల్పించినా గ్రామానికి చెందిన కొందరు ఉద్దేశపూర్వకంగా కంచెను తగలబెట్టారని వారిపై కేసు నమోదు చేయాలని సోమవారం కంచె తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా చూడాలని పోలీసులను కోరారు.

చర్యలు తీసుకుంటాం: ఎస్ఐ

మండలంలోని కడుగుంట గ్రామంలో వప్పతోట్టి అంకయ్య,కందిపాటి లక్ష్మి,అంకయ్యలకు సంబంధించిన వ్యవసాయ పొలం కంచెను కంచి తగలబెట్టిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై మహబూబ్ సుభాన్ అన్నారు. బాధితుల ఫిర్యాదుతో సంఘటనా స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు.

కాంగ్రెస్ టికెట్‌కు భాగ్యరాజ్ దరఖాస్తు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం, వేపగుంట గ్రామానికి చెందిన డాక్టరు ఎ భాగ్యరాజ్ చిత్తూరు లోకసభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పరిశీలించాలని కోరుతూ విజయవాడ లోని ఆంధ్ర రత్నభవన్లో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సుమారు 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యకర్తగా, ఆంధ్రప్రదేశ్ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తాను సేవలందించానని తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సేవ లందిస్తున్నానని తెలిపారు. తను పూర్తి కాలపు కాంగ్రెస్‌కి సేవ చేస్తున్నానని గతంలో పీసీసీ అధ్యక్షుల నాయకత్వంలోనూ ఇప్పుడున్న పీసీసీ అధ్యక్షులు వైఎస్ షర్మిల నాయకత్వంలో రెట్టింపు ఉత్సాహంతో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా చూడాలని పార్టీ కార్యకర్తగా పనిచేస్తున్నట్లు తెలిపారు. తనను చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ టికెట్‌ను ఆశిస్తున్న భాగ్యరాజ్

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశకి- వెంకటగిరి: వెంకటగిరిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆరి శంకరయ్య తెలిపారు. వెంకటగిరి నడిబొడ్డిలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 215 అమ్మవారిపేట చెరువు 36 ఎకరాల 10 సెంట్లు సదరు స్థలం అన్ని వైపుల నుండి ఆక్రమణలకు గురి అవుతోంది. ఆ చెరువుపై ఆధారపడి ఉన్న మాగాని వ్యవసాయ భూములు ప్రస్తుతం లేవు. అవుట్‌లో ఇవ్వడం వల్ల చెరువు పూర్తిస్థాయిలో నిరుపయోగంగా వుంది. కుమ్మరి మిట్ట నుంచి చెరువుగట్టును చదును చేసి రాణి పేట వరకు ఈ రెండు ప్రాంతాలను కలుపుతూ రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తే మిగిలిన చెరువు ప్రాంతాన్ని సుందరీ కరణ చేసి పార్కుగా తీర్చిదిద్దితే వెంకటగిరి కి మరో నిదర్శనం అవుతుంది. చుట్టుపక్కల ప్రాంతాలు కూడా ఖాళీగా ఉన్న లేఔట్లు ఇల్లులు నిర్మించుకుని ఆ ప్రాంతం మొత్తం అభివృద్ధి అవకాశం ఉంది. తద్వారా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఈ పార్కును వెంకటగిరి ప్రజలకు బహుమతిగా ఇవ్వాలని వెంకటగిరి ప్రజలు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి అయితేనే ఈ పని చేస్తారని వెంకటగిరి ప్రజలు విశ్వసిస్తున్నారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి వెంకటగిరి ప్రజల కోరికను నెరవేర్చాలని కోరారు. వెంకటగిరి నియోజకవర్గంలో వైసిపి గెలిపించాలని కోరారు.

మహిళా విశ్వవిద్యాలయంలో ఎగ్జిబిషన్స్ ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వార్షికోత్సవాల్లో భాగంగా మహిళ అధ్యయన కేంద్రం, విభాగం మహిళా వ్యాపార వేత్తలు ప్రోత్సహించే నిమిత్తమై 4,5,6 తేదీల్లో మహిళా విశ్వవిద్యాలయంలోని ఇమానిటీస్ బ్లాక్ వేదికగా ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని డీన్ ప్రొఫెసర్ అనురాధ ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళల వ్యాపారవేత్తలైన చేనేత ,పట్టు వస్త్రాలు, ఆర్టిఫిషియల్ నగలు మొదలైనవి స్టాల్స్ పెట్టుకున్నారని తెలిపారు. విద్యార్థులు వ్యాపార నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఫుడ్ స్టాల్స్ పెట్టించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ అధ్యయన కేంద్రం, విభాగం హెడ్ డాక్టర్ పి.నీరజ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న డీన్ అనూరాధ

బెంగుళూరు ఆర్‌టిసి సర్వీసులు రద్దు

ఇబ్బందుల్లో ప్రయాణికులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఏపీఎస్ఆర్టీసీ బెంగళూరుకు వెళ్లేందుకు బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పుత్తూరు ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం మూల్యంగా డిపోకు రావలసిన ఆదాయాన్ని కోల్పోవడమే కాకుండా ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. గతంలో ఉదయం ఐదు గంటలకు, ఏడు గంటలకు ఒకటి పుత్తూరు నుండి బెంగళూరు సర్వీస్‌లు నడిపేవారు. కానీ ఆ సర్వీసు రద్దు చేయడంతో ఉదయం బెంగళూరుకు వెళ్లే వారు నానా అవస్థలు పడుతూ కర్ణాటక ఆర్టీసీపై ఆధారపడాల్సి వస్తోంది. ఇకనైనా అధికారులు తెల్లవారుజామున నడిపే సర్వీసులను పునరుద్ధీకరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఒక మంచి బస్సు కూడా లేదు.. సత్యవేడు డిపో వాళ్ళ నయం అని అల్ట్రా డీలక్స్ నడుపుతున్నారని ప్రయాణికులు వాపోయారు. పుత్తూరు ఆర్టీసీ డిపో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు మాత్రమే సూపర్ లగ్జరీ కానీ అల్ట్రా డీలక్స్ కానీ నడిపితే బెంగళూరు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుంది.

కర్నాటక సర్వీసు కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులు

స్థానికేతరులకు టికెట్ ఇస్తే ఓట్లు పడవు

టిడిపి తిరుపతి పట్టణ మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలో స్థానికేతరులకు టికెట్ ఇస్తే ఓట్లు పడవని అధిష్టానానికి సూచించామని టిడిపి తిరుపతి పట్టణ మహిళా అధ్యక్షురాలు బ్యాంకు శాంతమ్మ పేర్కొన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాంతమ్మ మాట్లాడుతూ గత 20 రోజులుగా తిరుపతిలో హౌస్ అరెస్టులు లేవని, కొత్తగా వచ్చిన ఎస్పీ మల్లికా గార్గ్ పార్టీలకు అతీతంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని సంతోషిస్తున్న సమయంలో అధికార పార్టీ నాయకులకు తలొగ్గలేదని ఎన్నికల కోడ్ సమీపిస్తున్న సమయంలో ఎస్పీని మార్చడం దారుణం అన్నారు. ఎస్పీ మార్పుపై టిడిపి తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మను అరెస్టు చేయడం పట్ల బ్యాంకు శాంతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుతో సమానంగా ఓట్లు సాధించిన సుగుణమ్మకు తిరుపతి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం పట్ల అధిష్టానం ఎందుకు ఆలోచిస్తుందో అర్థం కావడం లేదన్నారు. బలిజ సామాజిక ప్రాతి నిధ్యం ఉన్న తిరుపతి నియోజకవర్గంలో వేరే ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు తిరుపతి టికెట్టు ఇవ్వడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అభ్యర్థి ఓటమి, గెలుపులు అధిష్టాన నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని, అధిష్టానం పొరబాటు ఎంపికలు చేస్తే ఆ ఫలితం పార్టీ పెద్దలే అనుభవిస్తారన్నారు. డబ్బులు ఖర్చుచేస్తారని తిరుపతి ఎమ్మెల్యే టికెట్ స్థానికేతరులకు ఇస్తే ఓట్లు పడవని, ఈ విషయాన్ని అధిష్టానం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో రేవతి, అనిత, లతా, సుబ్బు , తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - ఓజిలి: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఆహారాన్ని తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని పకృతి వ్యవసాయ శాఖ ఎన్ ఎఫ్ఏ మధు , డిఎంఎంటి వీరరాఘవయ్య పేర్కొన్నారు. ఎంపీడీవో శ్రీనివాస్ ఈఓపిఆర్డి మోహన్, ప్రకృతి వ్యవసాయం అంటే ఏమిటో ఓజిలి మండల ఇన్‌ఛార్జి జైతూన్ బీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలతో పాటు అధిక దిగుబడులు పొందచ్చన్నారు. రైతులు అధిక దిగుబడి కోసం ఎరువులు , క్రిమిసంహారక మందులు వాడుతుండడంతో నేల కలుషితమవుతుందన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడిపోతు న్నాయని పేర్కొన్నారు. పకృతి వ్యవ సాయం పద్ధతిలో వ్యవసాయం చేయ డం వల్ల భూమిలో సారం పెరగడంతో పాటు అధిక దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. అనంతరం ప్రజల భాగస్వామ్యంతో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను విక్రయించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్‌లో రాణించిన వెంకటేష్

ప్రజాశక్తి- నారాయణవనం: మిస్టర్ సౌత్ ఇండియా బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్ లో నాలుగో స్థానంలో నారాయణవనం గ్రామానికి చెందిన కీలపూడి వెంకటేష్ నిలిచారు. సౌత్ ఇండియన్ స్థాయిలో తమిళనాడు తిరువళ్లూరు జిల్లాలోని పల్లెపట్టులో ఆదివారం నిర్వహించిన బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్‌లో మిస్టర్ సౌత్ ఇండియాగా నాలుగో స్థానంలో తిరుపతి జిల్లా నారాయణవనంకు చెందిన కీలపూడి వాసిరెడ్డి కుమారుడు కీళ్లపూడి వెంకటేష్ ఛాంపియన్ షిప్‌తో పాటు ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్‌ను గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించిన బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్‌లలో కూడా రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో నిలవడం విశేషం. బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్ లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నారాయణవనంకు చెందిన కీలపూడి వెంకటేష్ సౌత్ ఇండియన్ స్థాయిలో బాడీ బిల్డర్ ఛాంపియనిషిప్ అందుకోవడం గర్వకారణం. జాతీయస్థాయిలో బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్‌లలో ఉత్తమ బాడీ బిల్డర్‌గా గెలుపొంది రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతులు తేవడమే తమ లక్ష్యం అని కీలపూడి వెంకటేష్ తెలిపారు. తమకు సహకరించిన గురువుల కు, తల్లిదండ్రులకు, రుణపడి ఉంటానన్నారు. బాడీ బిల్డర్ గా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడమే తమ లక్ష్యం అని వెంకటేష్ తెలిపారు.

బాడీ బిల్డర్ ఛాంపియన్ షిప్ పోటీల్లో గెలుపొందిన వెంకటేష్

మాడవీధుల పవిత్రతను కాపాడండి

- గాంధీ విగ్రహాన్ని మార్చడం బాధాకరం
- బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో చతుర్మాడ వీధుల పవిత్రత కాపాడాలని టిడిపి శ్రీకాళహస్తి నియోజకదవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి డిమాండు చేశారు. శ్రీకాళహస్తి మండలం ఊరందూరులోని తన స్వగృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాడవీధుల్లో రాజకీయ నేతల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం బాధాకరమన్నారు. దీని వల్ల శ్రీకాళహస్తి పవిత్రత దెబ్బతింటోందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. టిడిపి అధికారంలో ఉన్నపుడు చతుర్మాడ వీధుల్లో దేవతల ఫ్లెక్సీలు తప్ప... ఎలాంటి రాజకీయ పార్టీల నేతల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పురపాలక సంఘం కౌన్సిల్ లో తీర్మానించి ఈ నియమం అమలు చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పురపాలక కౌన్సిల్ తీర్మానం తుంగలో తొక్కి నిబంధనలు మరిచారన్నారు. తేరువీధిలో బిక్షాల గాలిగోపురం సమీపంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి స్థాన చలనం చేయడం బాధాకరమన్నారు. గాంధీజీ విగ్రహం ప్రస్తుతం ఎక్కడ ఉంచారో తెలియడం లేదన్నారు. ఎన్నో ఏళుగా లేని సమస్య ఇపుడు ఎందుకు వచ్చిందని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగానే మహాత్ముని విగ్రహం తొలగించారన్నారు. గాంధీజీ విగ్రహం మొదట ఉన్న చోటే పెట్టాలని కోరారు. కలెక్టరు అనుమతి లేకుండా జాతిపిత విగ్రహానికి ఎలా స్థానం చలనం ఎలా చేస్తారన్నారు. పురపాలకశాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి తీరు చూస్తుంటే శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో శివలింగం తొలగించి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేటట్లు ఉన్నాడన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక శ్రీకాళహస్తిలో ముక్కంటికే రక్షణ లేకుండా పోయిందన్నారు. వైసీపీ నేతల విధానాలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు.

క్రైం న్యూస్

శ్రీసిటీ బస్సును ఢీకొన్నకారు

ప్రయాణికులకు స్వల్ప గాయాలు

ప్రజాశక్తి-తడ: శ్రీసిటీ కంపెనీ బస్సును కారు ఢీకొన్న ప్రమాదంలో కారు డ్రైవరుతో పాటు యజమాని గాయపడిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది. తడ మండలం మాంబట్టు వద్ద జాతీయ రహదారిపై శ్రీసిటీ లోని ఓ ప్రైవేట్ కంపెనీ బస్సును ఇనోవా కారు సోమవారం ఢీ కొంది. కంపెనీలో పని షిఫ్టులు ముగించుకున్న కార్మికులను మాంబట్టు వద్ద జాతీయ రహదారి సమీపంలోని ప్రైవేట్ అపార్ట్ మెంట్‌ల వద్ద వదలి తిరిగి కంపెనీకి వెళుతున్న సమయంలో మాంబట్టు వద్ద యూ టర్న్ తీసుకుంటుండగా చెన్నై నుండి నెల్లూరు కు వెళుతున్న ఇనోవా కారు వేగంగా వెళ్లి షడన్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి బస్సును ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న డ్రైవరుతో పాటూ యజమాని స్వల్పంగా గాయపడ్డారు. తడ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కారును క్రేన్ సాయంతో పక్కకు తొలగించారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. కారు యజమానిని అంబులెన్స్‌లో హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుచానూరు సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడికాయల మండి సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడు అవిలాలకు చెందిన పుర్రాబాబు (34) గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనారోగ్యంతో ఉన్న ఆయన మత్తు వ్యసనాలకు బానిసై మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీ- వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. ఒరిస్సా కు చెందిన వలస కూలీ గౌరవ్ జానీ (35) తిరుపతిలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు . నాయుడుపేట-పూతలపట్టు ప్రధాన రహదారిలోని తిరుపతి రూరల్ సదరన్ స్పేస్ హోటల్ వద్ద సోమవారం రోడ్డు దాటుతున్న అతన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తిరుపతి రూరల్ పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని ప్రమాద ఘటనను పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాజీవ్ నగర్ లో చోరీ

ప్రజాశక్తి -తొట్టంబేడు: రాజీవ్‌నగర్‌లోచోరీకి గురైన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి పట్టణ శివారు లో కాళహస్తి- పిచ్చాటూరు ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న రాజీవ్ నగర్ కాలనీ లో కూరగాయల సుకుమార్ భార్య లలిత నివాసం ఉంటోంది. రాజీవ్ నగర్ లోని స్వామి హోటల్ వెనుక పక్క నివాసం ఉంటున్న లలిత ఈమె భర్త సుకుమార్ గత కొద్ది నెలల క్రితం మృతి చెందాడు. ఈమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లలిత ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుంది. ఈమె గత నెల 24 వ తేదీ ఆమె తల్లి ఊరు తొట్టంబేడు మండలము లోని కొత్త కన్నలి గ్రామానికి వెళ్లింది. అక్కడి నుంచే కంపెనీ కి వెళ్తుండేది అక్కడ నుంచి నాలుగవ తేదీ సోమవారం ఆమె సొంత ఇంటికి వచ్చింది. ఆమె తెల్లవారి ఎనిమిది గంటలకు ఇంటికి వచ్చేసరికి తలుపు పగలగొట్టి ఉండడంతో ఇంటిలోకి వెళ్లి చూసుకునేసరికే బీరువా పగలకొట్టి దొంగతనం చేసినట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించింది తొట్టంబేడు ఎస్సై రాఘవేంద్ర సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆమె ఇంటిలో 8 గ్రాములు బంగారు 20 వేలు నగదు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారిని దర్శించుకున్న సమంత

ప్రజాశక్తి-తిరుమల: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని సినీ నటి సమంత దర్శించుకున్నారు. సోమవారం విఐపి విరామ సమయంతో ఆమె స్వామి వారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో ఆలయ అధికారులు ఆమెకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ వెలుపల ఆమెతో ఫొటోలు దిగేందుకు భక్తులు ఉత్సాహం చూపారు.

మోహిని అలంకారంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం స్వామివారు మోహినీ అలంకారంలో దర్శమిచ్చారు. ఉదయం 8 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకన్న ఉత్సవ విగ్రహాలను పీఠంపై అదిష్టంపజేసి, వివిధ రకాల అభిషేకాలను నిర్వహించారు. అనంతరం పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించారు. స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాట ప్రదర్శనలు నిర్వహించారు. వాహనసేవలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ వెంకటస్వామి, ఆలయ అర్చకులు బాలాజి రంగచార్యులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాల సమర్పరణ

శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు, టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కలిసి స్వామివారికి సోమవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులకు జెఈవో వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ఆత్మీయ సమావేశంలో పులివర్తి నాని

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): టీడీపీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని చిత్తూరు జిల్లా టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చంద్రగిరిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పులివర్తి నాని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ఇంటింటికి తెలుపుతూ వైసీపీ వైఫల్యాలపై అవగాహన కలిగించి టిడిపి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం తిరుమలరెడ్డి, వి రమేష్ రెడ్డి, గౌస్ బాషా, సక్కూరి ధనంజయ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగరాజు నాయుడు, కార్యకర్తలు మహిళలు, యువత పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలో ఎంఈవో ముని సుబ్రహ్మణ్యం పలు పాఠశాలలను సోమవారం పర్యవేక్షించారు. ఈ పర్యవేక్షణలో భాగంగా నీర్పకోట హెచ్ డబ్ల్యు ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ పాఠశాలలో పిల్లలు ప్రార్థన సమయంలో పాల్గొని వారికి కొన్ని సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఎన్టీఆర్ నగర్ ఎంపీపీ పాఠశాల, తలారి వెట్టు ఎంపీపీ పాఠశాలను పరిశీలించారు. పొంగలి, కోడి గుడ్డు, కుర్మా రుచి చూచి వాటిపై సలహాలు, సూచనలు రెండవ మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం అందించారు. బుచ్చినాయుడు కండ్రిక జిల్లా పరిషత్ హై స్కూలులో ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోంచేశారు. విద్యార్థులకు రుచికరంతో పాటు నాణ్యమైన కూరగాయలతో రుచికరం లోపించకుండా చేసి పెట్టాలన్నారు. హాజరు శాతం తగ్గకుండా ఉండాలని, డ్రాప్ అవుట్ విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారికి అవగాహన కల్పించి పాఠశాలకు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

ప్రజాశక్తి-తొట్టంబేడు: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని దిగువ సాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి కోరారు. దిగువ సాంబయ్యపాళెంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలో వివాహాలు చేసి పిల్లల భవిష్యత్తు నాశనం చేయకూడదన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆది దంపతులు కల్యాణం రోజున బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కయ్యూరి బాలసుబ్రహ్మణ్యం, అంగన్ వాడీ సిబ్బంది మోహన రాణి, ఆశ వర్కర్ దుర్గ, కిశోర బాలికలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సదాశివకోనలోని శ్రీ కామాక్షి సమేత స్వామి దేవస్థానం మహాశివరాత్రి వేడుకల పోస్టరును సోమవారం మంత్రి రోజా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ జయచంద్ర, పాలకమండలి సభ్యులు ఎస్ ఎన్ గోపి, కమలమ్మ, ఉదయ్ కుమార్, శేఖర్ , షణ్ముఖ రెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.